శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వార్త



## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు సీఎం ప్రత్యేక అభినందనలు

**- రామాపురం పల్లె పండుగ వేదికగా జిల్లా పాలనా పనితీరుపై ప్రశంసలు**



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త - కలెక్టరేట్** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ సం దర్భంగా జిల్లాలో ప్రజా సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమ లు, పరిపాలనా పనితీరుపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై నిర్వహించిన సంతృప్తి సర్వేల్లో నెల్లూరు జిల్లా మిగతా 4 పేజీలో

## ఉదయగిరి పల్లె పండుగ 3.0 విజయవంతం



**వరికుంటపాడు(వింజమూరు), సెప్టెంబర్29, ప్రభా తవార్త** ఉదయగిరి నియోజక వర్గంలోని వరికుంట పాడుమం డలంలోనిపల్లె పండుగ 3.0 విజయవంతంగా నిర్వ హించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు

# పెత్తందార్లం కాదు... ప్రజలకు సేవకులం

**- ప్రజలు వేసిన ఓటు వృధా కాలేదు... నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన**
**- దూసుకెళ్తున్న డబులింజన్ పాలన... జెట్ స్పీడ్ వేగంతో అభివృద్ధి**
**- గ్రామాభివృద్ధిలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేశారు**
**- ఉదయగిరి పల్లె పండుగ 3.0 బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**- పల్లె పండుగ3.0లో భాగంగా రూ.11,085 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, డిప్యూటీ సీఎం**
**- వీబీ జీ రాంజీ శ్రామికుల వద్దకెళ్లి శ్రమదానం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్**

**వరికుంటపాడు(వింజమూరు), సెప్టెంబర్29, ప్రభా తవార్త** ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వలక్ష్యమని, తాము ప్రజలకు సేవకులమే తప్ప పెత్తందార్లం కాదని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఉద'యగిరి నియోజకవర్గం వరికుంటంపాడు మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రూ.11,085 కోట్ల విలువైన గ్రామీణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ 3.0లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,700 కోట్లతో 6 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, రూ.7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనం చేశారు. అలాగే పాడి రైతుల కోసం రూ.300 కోట్లతో 22 వేల మినీ గోకులాలు నిర్మాణం, రూ.225 కోట్లతో 50వేల ఎకరాల్లో ఉద్యాన తోటల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, రూ.110 కోట్లతో వెయ్యి కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలకు పల్లె పండుగ ద్వారా నాందీ పలుకుతున్నామని తెలి పారు. ప్రతిఇంటి ముందు సీసీ రోడ్ వేస్తు న్నామని... రోడ్ల ఏర్పాటుతో రాకపోకలు సాఫీగా సాగుతాయని



ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుం దన్నారు. పట్టణ ప్రాంతాల్లో రూ. 50 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామనిపల్లెల్లోనూ కనివినీ రీతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని సీఎం వెల్లడించారు. ప్రజల కళ్లకు కనబడేలా అభివృద్ధి చేస్తున్నామని... గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే అంశంపై దృష్టి పెట్టామన్నారు. మిగతా 2 పేజీలో



# వైసీపీ ఐదేళ్ల కంటే.. ఈ రెండేళ్లలోనే పదింతల రోడ్ల నిర్మాణం

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**
**- పల్లె పండుగ 1.0, 2.0తో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులు**
**- 100 రెట్లు ఎక్కువగా మినీ గోకులాలు**
**- బ్లీచింగ్ పౌడర్ కొనలేని స్థితి నుంచి.. సొంతంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీలను తీసుకొచ్చాం**
**- ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6,500 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం**
**- అడవి తల్లిబాటలో 1,500 కి.మీ.కు పైగా రహదారుల నిర్మాణం**
**- గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ 3.0**
**- పల్లె పండుగ 3.0లో 6 వేల కి.మీ. సీసీ రోడ్లు, 9,500 కి.మీ. బీటీ రోడ్లు**
**- 22,500 మినీ గోకులాలు.. 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు**
**- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ అభివృద్ధికి భారీ కార్యాచరణ**
**- ప్రజల భాగస్వామ్యంతోనే పారదర్శక గ్రామీణ అభివృద్ధి**
**- అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రజల పర్యవేక్షణ అవసరం**
**- ఉదయగిరి వేదికగా రూ.11,085 కోట్ల పల్లెపండుగ 3.0కు శ్రీకారం**

**వరికుంటపాడు(వింజమూరు), సెప్టెంబర్29, ప్రభా తవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పనులు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రగతి కిపునాది. ప్రతి కుటుంబం ఆర్థికంగాబలపడేలా, ప్రతి గ్రామం స్వయం సమృ ద్ధి సాధించేలా సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు ఎస్తోంది. రహదారులు, తాగునీరు, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, మౌలిక వసతులతోపాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే లక్ష్యంతో పల్లె పండుగ 3.0కు శ్రీకారం చుట్టామ్మని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పల్లె బలపడితేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందనే సంకల్పంతో ప్రతి పల్లెను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నామనిపేర్కొ న్నారు. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లెపండుగ 3.0 కార్యక్రమం



ద్వారా 11,085 కోట్లతో చేపట్టిన అభివృద్ధిపనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మిగతా 4పేజీలో



# మాది పేదలకు పట్టాభిషేకం... వాళ్లది విధ్వంసంతో రక్తాభిషేకం

**- సంక్షేమానికి సంక్షోభానికి వ్యత్యాసం చూడండి... మంచికి అండగా నిలవండి**
**- ప్రధాని మోదీ సహకారం... నాఅనుభవం... పవన్ హుషారుతో రాష్ట్రాభివృద్ధి**
**- నాడు వందల కిలో మీటర్లు... నేడు వేల కిలో మీటర్లలో సీసీ రోడ్ల నిర్మాణం**
**- 2024 కంటే కూటమికి ఆదరణ పెరిగింది... స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే హవా..**
**- ఉదయగిరి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**వరికుంటపాడు(వింజమూరు), సెప్టెంబర్29, ప్రభా తవార్త** కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం చేస్తుంటే.. మరోవైపు కొందరు విధ్వంసంతో రకాభిషేకం చేస్తామంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాటి విధ్వంసానికి, నేటి వికాసానికి.. నాటి సంక్షోభానికి, నేటి సంక్షేమానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలను నేరమయం చేసేవారెవరో, రాజకీ యాలతో ప్రజల జీవితాలను మార్చేవారెవరో ప్రజలు గమనించాలని అన్నారు. అభివృద్ధికి అడ్డొస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, మంచికి మద్దతుగా నిలవాలని సీఎం చంద్రబాబు కోరారు. పల్లె పండుగ3.0 కార్యక్రమం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండలం, రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో గత ప్రభుత్వ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండగట్టారు. ఓటమి చెందిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న విధ్వంసాన్ని... కుట్రలను సభికులకు వివరించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించడంతోపాటు... వాళ్ల కుట్రలను కూడా గమనించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 2024 ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడి ప్రధాని నరేంద్ర మోదీ, తాను, పవన్ కళ్యాణ్ ప్రజల ముందుకు వచ్చా మని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. ప్రజలు ఎన్నడూ ఇవ్వనంత మెజార్టీని 2024 ఎన్నికల్లో కూటమికి అందించారని, 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో



చరిత్ర సృష్టించారని తెలిపారు. నాడు ప్రజలు అద్భుతమైన గెలుపును అందిస్తూ చేసిన విజయ ధ్వానాలు ఇప్పటికీ తమ చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయని అన్నారు. 2024 ఎన్నికల నాటి కంటే ఇప్పుడు ఎన్డీఏ హవా మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రధాని మోదీ అందిస్తున్న కేంద్ర సహకారంతో తన అనుభవం, పవన్ కళ్యాణ్ హుషారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

**నాడు పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి :** గత ప్రభుత్వం చేసిన విధ్వంసంతో నాడు పల్లెలు కన్నీళ్ల పెట్టుకున్నాయని సీఎం విమర్శించారు. నాడు ఎక్కడ చూసినా గుంతలు, వీధి దీపాల కొరత, కనీసం బ్లీచింగ్ పౌడర్ వేసేందుకు కూడా నిధులు లేని పరిస్థితి ఉండేదన్నారు. ఆ దుస్థితి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పల్లెలను అభి వృద్ధి బాట పట్టించారని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు మాత్రమే వేస్తే.. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 6,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించి చరిత్ర సృష్టించిందని తెలిపారు. నాడు ఖర్చు చేసిన డబ్బులు ప్రజలకు కనిపించలేదని, నేడు కళ్లకు కనిపించేలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి సుమారు రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని వారసత్వంగా స్వీకరించామని, ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్ర మాలను ఆపలేదని చంద్రబాబు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్‌హిట్ చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారం వల్ల రాష్ట్రాన్ని ముం దుకు తీసుకెళ్లామని, వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని ప్రధాని మోదీ ఆదుకున్నారని చెప్పారు. గత పాల కులు దెబ్బతీసిన ఏపీ బ్రాండ్‌ను తిరిగి పునరుద్ధరించామని చంద్రబాబు అన్నారు. గతంలో పారిశ్రామి కవేత్తలను రాష్ట్రం నుంచి తరిమేసే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. కొత్త పాలసీలు, సంస్కరణలు తీసుకొచ్చి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నామని తెలిపారు.

**అభివృద్ధిని అడ్డుకుంటే సహించం :** వెలిగొండ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని చంద్రబాబు అన్నారు. రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే వెలిగొండ ప్రాజెక్టుకు రిబ్బన్ కట్ చేశారని విమర్శించారు. వెలిగొండ ఫేజ్2ను కూడా పూర్తి చేసి ఉదయగిరి నియోజకవర్గానికి నీళ్లు అందిస్తామని, మార్కాపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రజల జీవితాలను మార్చే పాలనకు, రాజకీయాలను నేరమయం చేసే విధానాలకు మధ్య తేడాను గమనించాలని కోరారు. పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దడం, ఆర్థిక అసమానతలను తగ్గించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని చంద్రబాబు కోరారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని... ఇక్కడుండేది నరేంద్ర మోదీ, సీబీఎన్, పవన్ కళ్యాణ్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అభివృద్ధికి అడ్డొస్తే ఎంత మాత్రం ఉపేక్షించమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# ఉదయగిరికి సీఎం వరాల జల్లు

**- రామాపురం పల్లె పండుగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటనలు**
**- వెలిగొండ ఫేస్2 ద్వారా నీళ్లు అందించి ఉదయగిరిని సస్యశ్యామలం చేస్తాం**



**వరికుంటపాడు(వింజమూరు), సెప్టెంబర్29, ప్రభా తవార్త** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరాల జల్లు కురిపించారు. రామాపురం పల్లె పండుగ సభలో నియోజకవర్గంలోని పలు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతూ నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**వెలిగొండ ఫేజ్2 పూర్తి చేసి ఉదయగిరిని సస్యశ్యామలం చేస్తాం:** వెలిగొండ ఫేజ్1ను పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అదే స్ఫూర్తితో వెలిగొండ ఫేజ్2ను కూడా పూర్తి చేసి ఉదయగిరి ప్రాంతానికి సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. వెలిగొండ జలాలతో ఉదయగిరిని సస్యశ్యామలం చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**రూ.52.52 కోట్లతో పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులు:** 65వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులను పూర్తి చేసేందుకు రూ.52.52 కోట్లు మంజూరు చేస్తామని సీఎం ప్రకటించారు. అటవీ అనుమతులు, భూసేకరణకు అవసరమైననిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు.

**సోమశిల హై లెవెల్ కెనాల్‌కు రూ.85కోట్లు:** సోమశిల హై లెవెల్ కెనాల్ ఫేజ్1 పనులకు సంబంధించి భూసేకరణ కోసం రూ.85కోట్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 2.35 లక్షల మందికి తాగు నీరు, 90 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఉదయగిరిని సస్యశ్యామలం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

**3,576 కోట్లతో డిఫెన్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్:** ఉదయగిరిని డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు. రూ.3,576 కోట్ల పెట్టుబడులు, సుమారు 5,100 మందికి ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు అవసరమైన క్లియరెన్స్‌లు ఇస్తామని తెలిపారు.

**సీబీజీ ప్లాంట్‌కు సహకారం:** ఉదయగిరిలో రూ.600కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న సీబీజీ ప్లాంట్‌కు నిరంతర విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**సోమశిల డ్యామ్ భద్రతకు రూ.117 కోట్లు:** సోమశిల డ్యామ్ భద్రత కోసం రూ.117 కోట్లు అవసరమని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రతిపాదించిన నేపథ్యంలో, పనులను తక్షణమే ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు.

**రాజవోలు చెరువు ఎత్తిపోతల పథకానికి గ్రీన్ సిగ్నల్:** క్రాకటూరు డిస్ట్రిబ్యూటరీ ద్వారా వింజమూరు ప్రాంతానికి తాగు, సాగునీరు అందించేందుకు రాజవోలు చెరువు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**189 ఫ్లోరైడ్ గ్రామాలకు విముక్తి-రూ.100 కోట్లు:** ఉదయగిరి, ఆత్మకూరు, మార్కాపురం నియోజకవర్గంలో 189 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల సమస్యను పరిష్కరించేందుకు రూ.100 కోట్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా తాగునీటి సమస్యకు పరిష్కారం:** రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా వలేటివారిపాలెం, గూడూరు, లింగసముద్రం మండలాలకు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

**రూ.1,000 కోట్లతో ఐఐటి సంస్థ:** మార్కాపురం జిల్లా కనిగిరి సమీపంలోని బల్లిపల్లి వద్ద సమీపంలో రూ.1,000 కోట్లతో నిర్మిస్తున్న ఐఐటీకి భూమి కొనుగోలు, భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అక్కడ ట్రిపుల్ ఐటీ (ట్రిపుల్ఐటీ) కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదని, అభివృద్ధికి ప్రజలు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సుపరిపాలనను గమనించి సహకరించాలని కోరారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘనస్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త - కలెక్టరేట** ఉదయగిరి నియోజకవర్గంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

## 3.0 పల్లెపండుగకు బస్సులకు జెండా ఊపిన ఎమ్మెల్యే



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి రామాపురంలో జరిగిన పల్లె పండుగ కార్యక్ర మానికి కోవూరు నియోజకవర్గం నుండి బయలు దేరిన బస్సులను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కమలాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, కోదండరామిరెడ్డి , వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ పఠాన్‌నస్రీన్ , టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, దుగ్గి శెట్టి హరినాద్ , దర్శి మాలాకొండయ్య, భువనశ్వరం మురళీ, క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు, నీటి సంఘం అధ్యక్షలు బత్తల హరికృష్ణా, ఇందుకూరుపేట నాయకులు వీరేంద్రచౌదరి, బండ్లకొండయ్య, మైనారీ నాయకురాలు షర్వీనా, షబ్బీర్, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, మైనార్టీనాయకులు, సుభానీ వవ్వేరు నాయకులు జొన్నలగడ్డ శివయ్య, గుబ్బా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చేసినది పట్టాభిషేకం కాదు - రక్తాభిషేకం

**స్థానిక ఎన్నికల కోసమే బాబు ఈవెంట్ల బిల్డప్**
**- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజం**



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త - వైద్యం** చంద్రబాబు చేసింది పట్టాభిషేకం కాదు రక్తాభిషేకం అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచి కూడా సెల్ఫ్ క్యాంపెయిన్ చేసుకోవడం చంద్రబాబుకు సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. పండుగ అంటే గుర్తొచ్చేది జగన్ పాలన ఆయన హయాంలోనే పల్లెలకు కాంతులులేని హైప్ ఉన్నట్లు క్రియేట్ చేసి మాయచేయడం బాబుకు వెన్నతో పె ట్టిన విద్య అని అన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత తీవ్రంగా నష్టపోతున్నారని కాకాణి ఆందోళన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత రక్తాన్ని పీల్చుకు తాగుతోందని తీవ్ర ఆగ్రహించారు. నెల్లూరు జిల్లాలోని పార్టీ కార్యాలయంలో జరి గిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎవరు ఏం చేశారో తెలు సని, కేవలం ప్రచార కార్యక్రమాలతో వాస్తవాలను మార్చలేరని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు ఏమీ చేయకపోయినా సరే అన్నీ తానే చేసినట్లు ప్రచారం చేసుకునేందుకే ఆర్భాటంగా ఈవెంట్లు నిర్వహిస్తూ బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో భాగంగా కేంద్ర నిధులతో చేసే పనులకు సైతం చంద్రబాబు తానే చేస్తున్నట్లుగా సెల్ఫ్ క్యాంపెయిన్ చేసుకుతిరగడం సిగ్గు చేటని మండిపడ్డారు. పల్లె పండగ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. నెల్లూరులో నిర్వహించిన పట్టాభిషేకం అభివృద్ధి కార్యక్రమం కాదని, కేవలం ప్రచార ఆర్భాటమేనని కాకాణి విమర్శించారు. ఉపాధి హామీ పథకం కింద సాధారణంగా చేపట్టే పనులకు భారీగా ప్రచారం కల్పిస్తూ, కొత్తగా ఏదో సాధించినట్లుగా చెప్పుకోవడం చంద్రబాబు దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని ఎద్దేవా చేసారు.

- ఈవెంట్ల పేరుతో బాబు బిల్డప్ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం చేపట్టినా సరే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు సహజంగానే సాగుతుటాయి. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, పంచాయతీ భవనాలు, రచ్చబండలు, ఉద్యానవన పంటల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు కొత్తవి కావు. కేంద్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టే ఉపాధి హామీ పనులకు భారీ ఈవెంట్ల పేరుతో రాజకీయ రంగు పులుముడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమం కంటే ఈవెంట్లు, ప్రచార కార్యక్రమాలపైనే ప్రభుత్వానికి ఎక్కువ ఆసక్తి ఉండటం ప్రజల దురదృష్టం. గత ప్రభుత్వాల పనులకు క్రెడిట్ తీసుకోవం చంద్రబాబుకు అలవాటుగా మారింది. వెలుగొండ ప్రాజెక్టులో వైఎస్సార్ హయాంలోనే సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను జగన్ ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పనులకు కూడా తానే కారణమన్నట్లుగా చంద్రబాబు ప్రచారం చేసుకోవడం గోబెల్స్‌కు సైతం మైండ్ పోతోంది. గతంలో సీ ప్లేన్ ప్రాజెక్టు పేరుతో చేసిన ప్రచారం ఏమైందో ప్రజలకు చంద్రబాబు వివరించాలి. గోదావరి జలాలను అనకాపల్లికి తరలించే విషయంలోనూ ఇప్పటికే ఉన్న వ్యవస్థల పరిధిలోనే అమలు చేస్తున్నారు. దానికే చంద్రబాబు పెద్ద పెద్దగా బిల్డప్ ఇస్తూ హైప్ క్రియేట్ చేసుకుంటున్నారు.

- స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే. పల్లె పండగ అంటే జగన్ హయాంలోనే.. చంద్రబాబు హయాంలో పల్లెలకు చేసినది ఏముంది స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోనే పల్లె పండగ -3 పేరుతో భారీ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఎన్నికల వేళ ప్రజలను మభ్య పెట్టేందుకే వరుసగా వివిధ కార్యక్రమాల పేరుతో ఈవెంట్లు నిర్వహిస్తూ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పడం లేదు. నిరుద్యోగ భృతి, గ్యాస్ సిలిండర్లు తదితర హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఆ పెట్టుబడులు ఎక్కడవచ్చాయి, ఏసంస్థలు పెట్టుబడులు పెట్టాయి, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో ప్రభుత్వం వివరాలు వెల్లడించాలన్నారు.

## కొక్కుపాడు ప్రాధమిక పాఠశాల తనిఖీ



**కోట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొక్కుపాడు గ్రామ ప్రాధమిక పాఠశాలను మంగళవారం ఆకస్మి కంగా మండల విద్యాశాఖధికారి..2 డి.మస్తానయ్య తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డలను పరిశీలించారు. డోక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పధకాన్ని పరిశీలించారు.అక్కడే ఉన్న అంగన్‌వాడీ స్కూల్‌ను కూడా ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతు ఒదాన్నాని అయన అడిగి తెలుకుసుకున్నారు.

## నృసింహుని సేవలో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాధ రామనుజ జీయర్ స్వామి



**రాపూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశి లక్ష్మీనృసింహ స్వామి వారిని మంగళవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాధ రామనుజ జీయర్ స్వామి దర్శించు కోన్నారు. కోనకు వచ్చిన జీయార్ స్వామికి ఆలయ అధికారులు, ఆలయ ప్రధానార్చకులు ,వేదపం డితులు వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జీయార్ స్వామి శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను జీయార్ స్వామికి అందించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, సెప్టెంబరు29 ప్రభాతవార్త :** కోవూరు లోని శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో మంగళవారం ఆలయంలో స్వా మివారికి ప్రాత: కాలమునే ఆలయ ప్రధాన అర్చ కులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిం చా రు. స్వామివారిని నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను చేపట్టారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## నేడు శుభస్వీకణా భవనం ప్రారంభోత్సం



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కైలాస భూమి పక్కనే శుభస్వీకరణ భవనాన్ని ఎంపి వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారం భించనున్నట్లు కమీటినిర్వాహకులు తెలిపారు. సాయింత్రం 5 గంటలకు ఎంపి,ఎమ్మెల్యే చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, శ్వేకరణ కరణ భవనం ప్రారంభించనున్నట్లు చెప్పారు.

## మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల

**కావలి,సెప్టెంబర్29, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో మిగిలిన 51మద్యం దుకాణములను 01.10.2026 నుండి 30.09.2027 వరకు ఒక సంవత్సర కాలపరిమితికి అవకాశము కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.దీనికి సంబంధించి నెల్లూరు జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ వారు నెల్లూరు వారు జిల్లా గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 86ను తేదీ 24.09.2026 తో విడుదల చేయడం జరిగిందని కావలి ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి.వెంకట్రావు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు కావలి ప్రొహిషన్, ఎక్సైజ్ స్టేషన్,పరిధిలో కావలి మునిసిపాలిటీ నందు1,జలదంకి మండలం 1,బోగోలు మండలము 1 మొత్తం మూడు షాపులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆసక్తి గలవారు ఎవరైనా వెబ్ సైట్ నందు వివరములను పొందుగలరని తెలియజేశారు. 3 లక్షల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ ను డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ నెల్లూరు వారి పేరు మీద చెల్లుబాటు అయ్యేలా జాతీయ గుర్తింపు పొందిన బ్యాంకుల నుండి పొందవలెనని తెలియజేశారు. పూర్తి వివరములను కావలి ప్రొహిషన్,ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించి వివరములు పొందగలరని కోరారు.ఈ అవకాశమును ఔత్సాహికులు సద్వినియోగము చేసుకొనవలసినదిగా తెలియజేశారు.

## సీఎం,డిప్యూటీ సీఎం లను కలిసిన కావలి ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్ర మానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలను అందజేయడం జరిగింది.

## సీఎం నారా చంద్రబాబు నాయు డుకి స్వాగతం పలికిన బిఎంఆర్



**కావలి,సెప్టెంబర్29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పల్లె పండుగ 3.0 సంబ రాలలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం రామాపురం గ్రామానికి బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పూలబొకేను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## ఆశలన్నీ రబీపైనే



**కోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు ఆశాజ నకంగా లేదు. ప్రస్తుతం అక్టోబర్ 1 నుంచి రబీ ప్రారంభం కానుండటంతో కర్షకులు ఆశలు పెట్టుకు న్నారు. అక్టోబర్ నుంచి రబీ మొదలవుతుంది. రైతులు ఆరుతడి పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయశాఖ గ్రామాల్లో నవంబర్ వరకు వరి నారుమడులు వేయవద్దని రైతులకు అవగాహన కల్పించారు. అయినా రైతులు ఆరుతడి పంటలపై మొగ్గుచూపుతున్నారు. అన్నదాతలు అక్టోబర్‌లో అయినా వర్షాలు కురుస్తాయని ఎదురు చూస్తున్నారు. మరికొందరు రైతులు మినుము, పెసర విత్తనాలను చల్లేందుకు సన్నద్ధమవుతున్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**కొడవలూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మండలం లోని నార్త్ రాజుపాలెం పంచాయతీ పరిధి తపాతోపు క్రాస్రోడ్డు వద్ద మంగళవారం ఉదయం రాంగ్రూట్లో వచ్చిన ద్విచక్ర వాహనం మరో బైక్ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. మృతుడు విడవలూరు మండలం అన్నారెడ్డి పాలెంకు చెందిన తాతా శ్రీహరిగా గుర్తించారు. గాయపడిన బోరో జునాలి, ఆమె తమ్ముడు రాజు నెల్లూరు జీజీహెచ్లో చికిత్స పొందుతున్నారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. కోవూరు శాంతినగర్కు చెందిన రామకృష్ణప్ప మంజునాథ్ రామన్నపాలెం సమీపంలోని ఫెడోరా సీ ఫుడ్స్ కంపెనీలో సివిల్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు. అదే కంపెనీలో ప్రాసెసింగ్ విభాగంలో పనిచేస్తున్న అస్సాం రాష్ట్రానికి చెందిన బోరో జునాలి నార్త్ రాజుపాలెంలో నివాసం ఉంటున్నారు. ఆమె తన తమ్ముడితో కలిసి ద్విచక్ర వాహనంపై నార్త్ రాజుపాలెం నుంచి ఫెడోరా సీ ఫుడ్స్ కంపెనీకి విధులకు బయలుదేరారు.టపాతోపు క్రాస్రోడ్డు దాటిన అనంతరం ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం వీరి బైక్ను ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలపై ఉన్నవారు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో తీవ్రంగా గాయప డిన తాతా శ్రీహరి కొద్దిసేపటికే మృతి చెందారు. మిగిలిన ఇద్దరిని నెల్లూరు జీజీహెచ్కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండె వైద్య పరిరక్షణ పై అవగాహన



**కావలి,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కావలి జవహర్ భారతి కళాశాల లోని డి.ఆర్.క్రీడా ప్రాంగణం నందు బుధవారం గుండె ఆరోగ్య పరిరక్షణ పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఏ.ఉమాచంద్ ముఖ్య వక్తగా పాల్గొని క్రీడా మైదానానికి నడకకు వ్యాయామానికి వచ్చిన పురజనులను,నర్సింగ్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులను,అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆరోగ్యక రమైన జీవనశైలి అలవర్చుకోవడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. వ్యాయామాన్ని పూర్తిగా విస్మరించకూడదు అని, అదేవిధంగా కసరత్తుల విషయంలో అశాస్త్రీయంగా వ్యవహరించకుండా జాగ్రత్త వహించి సరైన పద్ధతిలో క్రమం తప్పకుండా చేయాలి అని తెలియ జేశారు.సీటీ.ఎఫ్.ఎఫ్.ఆర్ పరీక్ష ద్వారా బ్లాకేజీ గుండె రక్త ప్రవాహాన్ని ఎంతవరకు ప్రభావతం చేస్తుందో అంచనా వేయవచ్చని తెలియజేశారు. ఈ పరీక్ష గుండె చికిత్స అవసరాన్ని నిర్ణయించడంలో వైద్యులకు అదనపు సమాచారాన్ని అందించి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. విశ్వోదయ రెక్టార్ డి.వినయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మన కంచంలోని ఆహార పదార్థాలను బట్టి రేపటి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని తెలియజేశారు.అనంతరం కార్యక్రమంలో భాగంగా 2రీ మారథాన్ వాక్ నిర్వహించడంతో పాటు, గుండె జబ్బులకు సంబంధించిన హెచ్చరిక సంకేతాలు,ప్రారంభ లక్షణాలు ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోస్టర్ల ద్వారా పురజనులకు అవగాహన కల్పించారు.క్రీడా మైదానంలో ఐదు అవగాహనా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు వాకర్స్‌కు రక్తపోటు, మధుమేహ పరీక్షలు,సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వాకర్స్‌కు సులభమైన వ్యాయామాలు, లాఫింగ్ థెరఫీ,ఆరోగ్యకర కసరత్తులు చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎం.వెంకటేశ్వర్లు,స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్. మాల్యాద్రి,జె.బి.డిగ్రీ కళాశాల డీన్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, నర్సింగ్ కళాశాల కోఆర్డినేటర్ డా.ఎం.వి.భాస్కర్ రెడ్డి, లక్ష్మీ వినయ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నర్సింగ్ కళాశాల ప్రధాన అధ్యా పకురాలు ఎస్తేర్ బ్యులా పర్యవేక్షణలో నర్సింగ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల సహకారంతో నిర్వహించడం జరిగింది.

## పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దు



**కావలి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఉదయగిరి నియో జకవర్గం వరికుంటపాడు మండలంలోని రామాపురం గ్రామంలో జరిగిన పల్లెపండుగ 3.0 భారీ స్థాయిలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ లు విచ్చేసిన సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు సిద్దు ఆధ్వర్యంలో కావలి జనసేన నాయకులతో భారీ స్థాయిలో తరలి వెళ్లి పాల్గొనడం జరిగింది.

## మంత్రి ఆనం సంకల్పానికి చంద్రబాబు బలం



**ఆత్మకూరు,సెప్టెంబరు29,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికోసం రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేస్తున్న కృషికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి కిలక భరోసా లభించింది. రామాపురంలో జరిగిన పల్లె పండుగ బహిరంగ సభలో సోమశిల సంబంధించిన పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించడం నియోసజకవర్గ అభివృద్ధికి కొత్త ఆశలు రేకెత్తించింది. సోమశిల జలాశయంతోపాటు హైలెవల్ కెనాల్ మొదటి దశకుసంబంధించిన కీలక పనులను ముందుకు తీసుకెళ్ళాలన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంకల్పానికి ముఖ్యమంత్రి స్పందనతో దీర్ఘకాలంగా ఈ ప్రాంత ప్రజలు , రైతులు ఎదురుచూస్తున్న సోమశిల అభివృద్ధి అంశానికి రామాపురం సభ వేదికగా మరో కీకల మందడుగుగా భావిస్తున్నారు.

## ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఎనెల్ హాస్పిటల్స్‌లో అవగాహన కార్యక్రమం




**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త – వైద్యం :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని ఎనెల్ హాస్పిటల్స్ ప్రాంగణంలో హృదయ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గుండె జబ్బులు రావడానికి ప్రధాన కారణాలు, ఏ విధమైన అలవాట్ల వల్ల గుండెపై ప్రభావం పడుతుంది, రోజువారీ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. గుండె సంబంధిత సమస్యలకు సంబంధించిన లక్షణాలు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎప్పుడు వైద్యులను సంప్రదించాలి, ఏ వయస్సు నుంచి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కార్డియాలజిస్ట్ డాక్టర్ చందన్ మాట్లాడుతూ గుండె వేగంలో వచ్చే మార్పులను ఎలా గుర్తించాలి, గుండెకు సంబంధించిన అసాధారణ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను వివరించారు. గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రణీత్,ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది,రోగులు,వారి సహాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, అవసరమైన సమయంలో తక్షణ వైద్య సహాయం పొందడం యొక్క ప్రాధాన్యతను వివరించారు.

## ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త – వైద్యం:** ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్క్‌లో హృదయ ఆరోగ్యంపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, క్యాథ్‌ల్యాబ్ డైరెక్టర్ డా. సి. విజయ్ అమర్నాథ్ రెడ్డి, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. జయరామ్ ఎం. కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ అండ్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డా. పి. మనోహర్ రెడ్డి, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ అండ్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డా. బాలకృష్ణ, డా. విజ్ఞ చరణ్ పాల్గొని ప్రజలకు గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం, ఒత్తిడి, ధూమపానం వంటి కారణాలతో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. గుండె జబ్బులను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోజువారీ జీవితంలో సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, ధూమపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని వైద్యులు సూచించారు. గుండెకు సంబంధించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మన గుండెను కాపాడుకుందాం.. ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగిద్దాం అనే సందేశాన్ని మెడికవర్ హాస్పిటల్స్ ప్రజలకు అందించారు.

## పల్లె పండుగ-3.0 కార్యక్రమానికి నిరంతర విద్యుత్ సరఫరా

### - అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు- ఎస్ఈ పి.సుధాకర్



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభా తవార్త – వైద్యం** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో నిర్వ హించిన పల్లె పండుగ – 3.0 కా ర్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ము ఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యా ణ్ విచ్చేసిన సందర్భంగా, కార్యక్రమానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం లేదా ఇతర ఇబ్బందులు తలె త్తకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం కోసం గత పది రోజులుగా ఆత్మకూరు ప్రాంతంలోనే ఉండి నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి విధులు నిర్వహించిన ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను నాయక్‌కి, వారి టీమ్‌కు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ నెల్లూరు పి. సుధా కర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా కార్పొరేట్ ఆఫీస్ నుండి నోడల్ ఆఫీసర్‌గా విచ్చేసి కా ర్యక్రమ ఏర్పాట్లను సమన్వయం చేసిన జగదీశ్‌కి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కే. పరంధామయ్య, లక్ష్మీనా రాయణ, అల్తాఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఓఅండ్ఎం ఇతర అధికారులు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరి సమిష్టి కృషి, సమన్వయం, అంకితభావాన్ని ఎస్ఈ పి. సుధాకర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సమన్వయంతో ప్రజలకు నిరంతరాయమైన విద్యుత్ సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ముసునూరులో వైసిపి గుర్తింపు కార్డులు పంపిణీ



**కావలి, సెప్టెంబర్29,ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియో జకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని15,16 వార్డుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేతిరెడ్డి జగదీశ్వర ఆధ్వర్యంలో బుధవారం ముసునూరులో పార్టీ గుర్తింపు కార్డు లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు గతంలో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంల వలనో ఇతర కారణాల వలనో వైసిపి పార్టీ ఓడిపోవడం జరిగిందన్నారు. అయినా కానీ ప్రతి కార్యకర్త మనోధైర్యంతో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మీద అభిమానంతో వచ్చి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో ముసునూరులో 50 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు,పలు సంక్షేమ కార్యక్రమా లను చేపట్టడం జరిగిందన్నారు. ముసునూరు నుండి మద్దూరుపాడు వరకు ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు గత వైసిపి పాలనలో ప్రారంభించడం జరిగిందన్నారు. పలు కారణాల వలన పనులు ఆగిపోవడంతో ఇప్పుడు చేపడుతున్నారు తప్ప కొత్తగా ఈ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. ముసునూరులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని దానిని పూర్తి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త యుద్ధ ప్రాతిపదికన పని చేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటినట్లయితే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం సాధించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు,నెల్లూరు వెంకటేశ్వర్ల రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెత్తందార్లం కాదు... ప్రజలకు సేవకులం

**మొదటిపేజీ తరువాయి** గోకులం షెడ్లు, మ్యాజిక్ డ్రైన్లను నిర్మిస్తున్నామని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇంటి స్థలం, విద్యుత్, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రకు గ్రామాలే నాందీ పలకాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు.. ఆర్థిక అసమానతలు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**పల్లె వికాసంలో పవన్ చొరవ అభినందనీయం..**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఇప్పటికే మూడు పల్లె పండుగ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఉద్యమ స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని, పల్లె వికాసంలో ఆయన తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అభినందించారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా పవన్ అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సీఎం తెలిపారు. రెండున్నర దశాబ్దాల తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థలోని వివిధ హోదాల్లో ఉన్న 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,136 కోట్లు విడుదల చేశామని చెప్పారు. లక్షకు పైగా పంటకుంటలు తవ్వించడంతో పాటు పశువుల కోసం నీటి తొట్టెలు నిర్మించామని వివరించారు. పవన్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు 13 జాతీయ అవార్డులు రావడం అభినందనీయమన్నారు. 2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి తాను, పవన్ కళ్యాణ్ ప్రజలకు వద్దకు వచ్చి రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నాడు హామీ ఇచ్చిన విధంగానే రాష్ట్రాన్ని నడిపిస్తున్నా మన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓటు వృథా కాలేదని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి అన్నారు. చెప్పిన విధంగానే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెండేళ్లలో అభి వృద్ధిని పరుగులు పెట్టిస్తోందని, జెట్ స్పీడ్‌తో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. సంక్షేమంఅభివృద్ధిసుపరిపాలనే ఎన్డీఏ ప్రభుత్వ మంత్రమని పేర్కొన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, సామాజిక పింఛన్లు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. పేదలకు రూ.5కే అన్నం అందించే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిలిపివేసిందని, తాము తిరిగి అమలు చేస్తున్నామని చెప్పారు. మత్స్యకారులు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని, ఆమూల్ బ్రాండ్ స్థాయిలో స్వయం బ్రాండ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును తానే ప్రారంభించానని చెప్పారు. వెలిగొండ ఫేజ్2 పనులను కూడా పూర్తి చేసి. ఉదయగిరి నియోజకవర్గాన్ని.. మార్కాపురం జిల్లాను సస్య శ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. హంద్రీనీవా ద్వారా రాయలసీమ చివరి భూములకు నీరందిస్తున్నామని, పోలవరం ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లి ప్రాంతానికి నీటిని తీసుకెళ్తున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య, ఉద్యాన పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

**మరింత సంక్షేమం... మరింత అభివృద్ధి** విశాఖలో 28 వేల మందికి పైగా కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించామని, విజయవాడలో మరో 24 వేల మందికి పట్టాలు అందించనున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో మూడు లక్షల ఇళ్లకు శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే పొట్టి శ్రీరాములు జలధార పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వ సహాకారంతో జల్ జీవన్ పనులను భారీ ఎత్తున ప్రారంభించబోతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పించేలా వివిధ రంగాల్లో పరిశ్రమలను తీసుకొస్తూ ఏపీని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. కృష్ణపట్నంరామాయపట్నం పోర్టుల మధ్య దగదర్తి విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే రైల్‌రోడ్ కనెక్టివిటిని పెంచి నెల్లూరుప్రకాశం జిల్లాలను లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. బీపీసీఎల్ ప్లాంట్ ద్వారా రూ.లక్ష కోట్ల పెట్టుబడులు రానున్నాయని, డిఫెన్స్ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతానికి వస్తున్నాయని చెప్పారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన నెల్లూరు, ఉదయగిరి ప్రాంతవాసులు తిరిగి ఇక్కడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదని, అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత ప్రజలదని అన్నారు. తమ అభివృద్ధిని చూసి సహకరించాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ప్రభుత్వానిదైతే.. ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రజలదని సీఎం చెప్పారు.

**ఉదయగిరి సభలో ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు** పల్లె పండుగ3.0 కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని కీలక ప్రకటనలు చేశారు. పెద్దిరెడ్డిపల్లె రిజర్వాయర్ కాల్వ పనులకు రూ.52 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్1 నిర్మాణానికి అవసరమైన రూ.85 కోట్లు అందిస్తామని తెలిపారు. డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌కు అవసరమైన క్లియరెన్సులు మంజూరు చేస్తామని, సీబీజీ ప్లాంట్‌కు నిరంతర విద్యుత్ సరఫరాకు సహకరిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. సోమశిల డ్యామ్ భద్రతకు అవసరమైన నిధులు సమకూరుస్తామని వెల్లడించారు. క్రాకటూరు డిస్ట్రిబ్యూటరీకి నిధులను సమకూర్చడంతోపాటు వింజమూరు ప్రాంత పరిధిలో తాగు, సాగునీటి అవసరాల కోసం రాజవోలు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. కనిగిరి ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి.. బీటే రోడ్ల పునర్నిర్మాణానికి వీబీజీ రామ్‌జీ గ్రాంట్ అందిస్తామని చెప్పారు.

కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా ఓలేటివారిపాలెం, గూడూరు, లింగసముద్రం మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కనిగిరిబల్లిపల్లె వద్ద ట్రిపుల్‌ఐటీ ఏర్పాటుకు సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం కాకొల్లువారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ శ్రమదానం చేశారు. వీబీజీ రాంజీ శ్రామికుల వద్దకు వెళ్లి పొలాల మధ్య డొంక రోడ్డు పనులను ప్రారంభించారు. కాలినడకన పల్లెపండుగ అభివృద్ధి పనుల పరిశీలనించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఖివీబీ జీ రాంజీఖి శ్రామికులతో కలసి సీఎం, డిప్యూటీ సీఎం, మాధవ్ గ్రూప్ ఫొటో దిగారు.

**ఆసక్తిగా ర్యాంప్ వాక్...**

ఆకట్టుకున్న ఏర్పాట్లు సీఎం, డిప్యూటీ సీఎంలు సభా వేదిక మీదకు రాగానే సభికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. తమ మెళ్లో వేసుకున్న కండువాలను గాల్లో ఊపుతూ సభికులు స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంప్ మీద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చూసి పలువురు మహిళలు ఆనందంతో డ్యాన్సులు చేశారు. ర్యాంప్ వాక్ చేసిన సీఎం, డిప్యూటీ సీఎంలను ఫొటోలు తీసేందుకు పలువురు సభికులు ప్రయత్నించారు. తమ కుర్చీల్లో నుంచి లేచి ఫోన్లల్లో ఫొటోలు తీసుకున్నారు. ఇక పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు చేశారు. మామిడి తోరణాలు, రంగవల్లులతో అతిధులకు, ప్రజలకు స్వాగత ఏర్పాట్లు చేశారు. సభ అనంతరం కాకొల్లువారిపాలెం గ్రామంలో పల్లె పండుగ 3.0లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పరిశీలించారు. గ్రామస్థులు వారికి పూలు జల్లి ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం, డిప్యూటీ సీఎం.. గ్రామస్థులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం రామ్ నారాయణ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహా నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

